



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 264 | శనివారం | 04-07- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 264 | Saturday | 04-07- 2026 | Price: ₹3/- | Pages: 8 |


## పదేళ్లలో అప్పులు..

# రూ.8,21,651 కోట్లు

### కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అక్షరాల అప్పులు

**10 శాతం వడ్డీకి కూడా మీరు అప్పులు తెచ్చారు**

**తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అబద్ధాల ప్రచారం**

**అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు**


**చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు**

**నాటి అప్పులు, తప్పులపై కేసీఆర్ స్పందించాలి**

**హరీష్ రావు అబద్ధాలను కట్టిపెడితే మంచిది**

**మేం వచ్చాక రూ.2.08లక్షల కోట్లు చెల్లించాం.**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్**



**హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):** గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆరఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం లేనిపోని అబద్దాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆరఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతు న్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క విOడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు , బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని

మిగతా 2లో



## నిరుద్యోగులకు

# తీపికబురు

**హోంశాఖలో 7వేల ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధం**

**ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ**

**ఒకటి, రెండు రోజుల్లోనే నోటిఫికేషన్ ప్రకటన**

**హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. హోంశాఖ పరిధిలోని పోలీస్, జైళ్లు, అగ్నిమాపకశాఖ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) విభాగాల్లో ఖాళీగా ఉన్న కొలువుల భర్తీకి రంగం సిద్ధః చేసింది. ఈ మేరకు దాదాపు 7 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం అధికారికంగా ఆమోదముద్ర వేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే 5 వేల పోలీస్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఉత్తర్వులు జారీ కాగా, మిగిలిన 2 వేల పోస్టుల భర్తీకి కూడా త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ మిగిలిన పోస్టులలో ఎస్పీఎఫ్, జైళ్లశాఖ, అగ్నిమాపక శాఖలకు సంబంధించిన ఖాళీలు ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) నోటిఫికేషన్

మిగతా 2లో



## ప్రెస్‌క్లబ్‌లో జూపల్లి సవాల్

**సవాల్‌పై కట్టబుడి ఉన్నందునే వచ్చానని వెల్లడి**

**అబద్ధాల లేఖలతో ప్రచారం చేస్తున్న హరీష్ రావు**

**బీఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి**

**హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సాయంత్రిం ప్రెస్‌క్లబ్‌కు వచ్చారు. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానని చెప్పారు. ఈ మేరకు మంత్రి జూపల్లి శుక్రవారం సాయంత్రం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానన్నారు. కేసీఆర్,

మిగతా 2లో

### అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం

# అబద్ధాలు

**పూటకో మాట.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు**

**విమర్శలు గుప్పించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



**సంగారెడ్డి, జూలై3(క్విక్ టుడే న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్దాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎసఐఆర్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశాడు. కానీ రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3,45,294 కోట్లు అని చెప్పాడు. నాలుగు నెల కిందనే నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అంత చెప్పాడు అంటే ఈ నాలుగు నెలలది కూడా కలిపితే రూ. 4 లక్షల కోట్లు దాటుతుందన్నారు. జూపల్లి ఒక మాట

మిగతా 2లో



## రాష్ట్రంలో అద్దంలా రోడ్లు

**జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం**

**నల్లగొండ`మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి**

**వర్షా కాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు**

**6న కరీంనగర్ జిల్లా హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన**

**ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల విOదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మOలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని

మిగతా 2లో



## లోయలో పడిన బస్సు

**పాకిస్థాన్‌లో 40మంది ప్రయాణికుల దుర్మరణం**

**ఇస్లామాబాద్, జూలై3:** పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షేరానీ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధి కారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని ట్రామా సెంటర్‌కు

మిగతా 2లో

## కియా అభివృద్ధికి..

# బ్రాహ్మణీ స్టీల్స్ అవినీతికి నిదర్శనం

**అనంత నుంచి 90 దేశాలకు కియా కార్ల ఎగుమతి**

**బ్రాహ్మణీ స్టీల్స్ పేరుతో ఐరన్ ఓర్ దోపిడీ,**

**స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**



**కడప, జూలై 03 (క్విక్ టుడే న్యూస్):** రాయలసీమ అంటే ఇప్పుడు హార్టికల్చర్, అరుదైన ఖనిజాలు, స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్` రాయల్ ఎన్ ఫీల్డ్. కియాకార్లు, హీరో బైక్స్ , డ్రోన్లు, ఫైటర్ జెట్లు, ఎలక్ట్రానిక్స్ గ్రీన్ ఎనర్జీ. అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించిన తరవాత సీమ అభివృద్ధికి సంబంధించి చంద్రబాబు మాట్లాడారు. సీమ ఇకపై ఏమాత్రం కరువు నేల కాదు, జలకళ ఉట్టిపడే పచ్చని ప్రాంతం. పరిశ్రమలు, రాయలసీమ స్టీల్ ప్లాంట్‌తో ఓ నవ శకం మొదలైంది. విభజన తర్వాత ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, అనుమానాలు దాటుకుని రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాం. గత పాలకులు మోసపూరితంగా శంకుస్థాపనలు

మిగతా 2లో

### రైలు కిందపడి

## దంపతుల ఆత్మహత్య

**వరంగల్ జిల్లా పాపయ్యపేట దంపతులుగా గుర్తింపు**



### ఐదు ఎకరాల్లోపు రైతులకు

## రైతు భరోసా పూర్తి

**నాలుగు రోజుల్లో రూ.6,590.37 కోట్ల జమ**



**హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):** రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
శనివారం 4 జూలై 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..





# ప్రెస్‌క్లబ్‌లో జూపల్లి సవాల్

కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. తాను వెనకడుగు వేసి పారిపోయే వ్యక్తిని కానన్నారు.. 'కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు 4 పేజీల చొప్పున లేఖలు రాశా. ముగ్గురికీ వాట్సాప్‌లోనూ ఆధారాలతో లేఖలు పంపించా. రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ.8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. లేఖలో తాను ప్రస్తావించినవి అబద్ధాలని నిరూపించ గలరా అని మంత్రి ప్రశ్నించారు. తాను చెప్పినవి అబద్ధాలైతే రాజీనామాకు సిద్ధం అంటూ పునరుద్ఘాటించారు. హరీశ్‌రావు సొల్లు పురాణం చెబుతున్నారు. నా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారు. నేను అడిగింది ఏంటి? హరీశ్ చెప్పిందేంటి అని నిలదీసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కోసం 3 కుర్చీలు వేశాం. హరీశ్‌రావు రాసిన లేఖలో ఏవిÖ లేదు. ఇప్పటికైనా విలువలతో బతకండి' అని అన్నారు. కాగా, చర్చకు రావాలని పిలిచి పోలీసులతో అడ్డుకుంటున్నారని బీఆరఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్రంలో అద్దంలా రోడ్లు

ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు ` ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రావిÖణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సవిÖక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.విÖ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్`2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.విÖ పొడవుగల నల్లగొండ`మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని,అయినా..వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మÖడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్ లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు. ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. ªSజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా....మÖడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబర్ 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సనత్ నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ మంత్రి సూచించారు. ఈ వారం నుండే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక సైట్ విజిట్స్ చేస్తానని..పనుల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తన దృష్టికి వస్తే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని,కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. బాసర,భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు..సంబంధిత ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సూచించారు. ఈ సవిÖక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఈఎన్సి జయ భారతి,అన్ని విభాగాల సి.ఈ లు.. బి.వి రావు,రాజేశ్వర్ రెడ్డి,ధర్మారెడ్డి, వసంత్ నాయక్,వనజ,రాజేందర్,నర్సింగ్ రావు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

# లోయలో పడిన బస్సు



తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపంతో ఓ బస్సు ఆగిపోయిందని, దీంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని అధికారులు చెప్పారు. దీంతో బస్సు ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ఈ ప్రమాదం జరిగిన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కియా అభివృద్ధికి.. బ్రాహ్మణీ స్టీల్స్ అవినీతికి నిదర్శనం




చేశారు. 2019లో ఓసారి, 2023లో మరోమారు శంకుస్థాపన, భూమి పూజలు చేశారు. ఐదేళ్ల కాలంలో శంకుస్థాపనలు తప్ప ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టాం. పూర్తిగా గ్రీన్ ఎనర్జీతో ఉక్కు ఉత్పత్తి చేస్తారు. విశాఖ ఉక్కు సంక్షోభంలో ఉన్నప్పుడు కేంద్రంతో మాట్లాడి రూ.11,440 కోట్ల ఆర్థిక సాయంతో ఆదుకున్నాం. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. జేఎస్‌డబ్ల్యూ బళ్లారి ప్లాంట్ కంటే అధిక సామర్ధ్యంతో రాయలసీమ ప్లాంట్‌ను తీర్చిదిద్దాలి. గండికోట నుంచి 15 కిలోవిÖటర్ల మేర పైప్ లైన్ వేసి 2 టీఎంసీల నీటిని స్టీల్ ప్లాంట్ కు సరఫరా చేస్తాం. రాయలసీమ ప్రాంతంలో ఉన్న అత్యంత నాణ్యమైన ముడి ఇనుము ఖనిజాన్ని కూడా ప్లాంట్ కు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. రోడ్డు, రైలు, పోర్టు కనెక్టివిటీ వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత పాలనలో రాయలసీమ నష్టపోయిందిరాయలసీమ ఎవరి వల్ల నష్ట పోయిందో ప్రజలు గుర్తించాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. "దేశ వ్యాప్తంగా పోటీ ఉన్నా 2017లో అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తీసుకువచ్చాం. 536 ఎకరాలను కేటాయించి, నీళ్లు ఇచ్చి ఉత్పత్తికి అన్ని విధాలా సహకరించాం. మేం తెచ్చిన కియా కంపెనీ 19 లక్షల కార్లు ఉత్పత్తి చేసింది. ఇందులో 3 లక్షల కార్లు 90 దేశాలకు పైగా ఎగుమతి అయ్యాయి. కియాతో అనంతపురం దశదిశా మారింది. గతంలో కొందరు స్వార్థపరులు కేవలం సొంత ప్రయోజనాల కోసమే పనిచేసి



అక్రమాలు చేశారు. 2007లో 14 వేల ఎకరాలను బ్రహ్మణీ స్టీల్స్ కు భూములు ఇచ్చి భ్రమలు కల్పించారు. ఎయిర్ పోర్టు కడతామని అన్నారు. ఇప్పటి వరకూ అతీగతి లేదు. క్యాప్టివ్ మైనింగ్ అని చెప్పి ఓబుళాపురం గనుల నుంచి దోపిడీ చేశారు. ముడి ఇనుము ఖనిజాన్ని విదేశాలకు స్మగ్లింగ్ చేశారు. అసలు ప్లాంటే పెట్టలేదు. దేశానికి ఉపయోగపడాల్సిన సంపద విదేశాలకు తరలిపోయింది. తప్పు చేసిన వ్యక్తులు జైలుకు వెళ్లారు. ఈ ఒక్క ఉదాహరణతోనే ఎవరిది విశ్వసనీయతో, ఎవరు మోసగాళ్లో అర్థం అవుతుంది. రాయలసీమ సంపద ఈ ప్రాంత అభివృద్ధికే ఉపయోగపడాలి. ఇక్కడి ముడి ఇనుముతో ఇక్కడే ఉక్కు తయారు కావాలి. రాష్ట్రానికి చెందిన యువత ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కడప జిల్లాకు, రాయలసీమకు ఏవిÖ చేయలేదు." అని సీఎం అన్నారు. విశ్వసనీయత లేని పార్టీకి విలువెక్కడ'గత పాలకులు రాయలసీమలో ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేక పోయారు. గండికోట ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరలోనే ఇస్తాం. సాగునీరు, తాగునీటి అవసరాలు తీరుస్తాం. అవుకు టన్నెల్ పూర్తి చేసి పులివెందులలో చీని తోటలు కాపాడాం. ఎర్రబెల్లి చెరువుకు నీళ్లు ఇచ్చి రైతుల కష్టాలు తీర్చాం. సీమలో స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్సు, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయి. స్పేస్ సిటీలో, డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు జేఎస్‌డబ్ల్యూ ముందుకు వచ్చింది. నమ్మకంతో, విశ్వాసంతో పాలన అందిస్తున్నాం కాబట్టే పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానంతో ఆటలు ఆడుకోవద్దని చెబుతున్నాను. గత పాలనలో మన రాజధాని ఏమిటో ఎక్కడుందో కూడా చెప్పలేని పరిస్థితి. వారికి విశ్వసనీయతే లేదు. నిన్న మావిగన్ అన్నారు. నేడు విజయవాడ అంటున్నారు. మతిస్థిమితం లేని వ్యక్తులు రాజకీయం చేస్తున్నారు. మÖడు ముక్కల ఆటతో రాష్ట్రాన్ని, ప్రజల్ని తీవ్రంగా నష్ట పరిచారు. ప్రజలంతా కాలరెత్తుకుని చెప్పుకునేలా అమరావతిని అభివృద్ధి చేస్తాం. హింస, నేరాలతో కాదు.. ప్రజల కోసం బాధ్యతగా రాజకీయాలు చేయాలి. విజయవాడ యువకుడి అదృశ్యం ఘటనను కూడా రాజకీయం చేసేలా వైసీపీ వ్యవహరిస్తోంది. పోలీసులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉన్నారు. విధ్వంసమే గొడ్డలి పార్టీకి అజెండా. గంజాయి బ్యాచ్ విషయంలో కఠినంగా ఉండాలని ఆదేశించాను. మా హయాంలో శాంతిభద్రతలకే పెద్ద పీట. అలాగే, హార్టీకల్చర్ సాగుతో లింగాల మండలంలో రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం వస్తోంది. ఆగస్టు 15 నాటికి గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌కు మదనపల్లిలో శంకుస్థాపన చేస్తాం. రాయలసీమ హార్టీకల్చర్ హబ్ కోసం పూర్వోదయ పథకం కింద రూ.40 వేల కోట్లు వ్యయం చేస్తాం. ప్రైవేటు రంగం నుంచి మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. అమెరికాలో ఉన్న గ్రాండ్ కాన్యాన్‌కు ధీటుగా మన గండికోటను అభివృద్ధి చేస్తాం.' అని సీఎం వ్యాఖ్యానించారు.

# నిరుద్యోగులకు తీపికబురు

జారీ చేయడానికి ముమ్మర కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రక్రియ పూర్తిగా కొలిక్కి వచ్చిన వెంటనే, ఒకట్రెండు రోజుల్లోనే అధికారిక నోటిఫికేషన్ వెలువడనుంది. దీంతో రాష్ట్రంలో నియామక ప్రక్రియ అధికారికంగా మొదలుకానుంది. హోంశాఖలో కొలువుల భర్తీ కోసం గత కొద్దిరోజులుగా నిరుద్యోగుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం నిరుద్యోగ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకొంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పోలీస్ శాఖలో రాబోతున్న నాలుగో పెద్ద నోటిఫికేషన్ ఇది. అంతకుముందు, తొలిసారిగా 2015 డిసెంబరు 31న 9,281 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. ఆ తర్వాత రెండోసారి 2018లో 1,217 ఎస్సై స్థాయి పోస్టులు, 16,285 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. అనంతరం మూడోసారి 2022లో 554 ఎస్సై పోస్టులు, 15,644 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పుడు తాజాగా విడుదల కాబోతున్న 7 వేల పోస్టుల నోటిఫికేషన్ నాలుగోది కావడం విశేషం.

# అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు

చెబుతున్నాడు, రేవంత్ రెడ్డి ఇంకో మాట చెబుతున్నాడు. ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించాడు. పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు. తాము వచ్చాక రూ.1.77లక్షల కోట్లు అప్పు చేశామని జూపల్లే చెప్పారు. ఆర్‌బీఐ వద్ద తెచ్చిన ఎఫఆర్‌బీఎం అప్పులు మొత్తం చెబుతా. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.1.86లక్షల కోట్లు. ఆర్‌బీఐ తెచ్చిన అప్పులోనే తేడాలు చెప్పారు. ఏం చేయాలో అర్థంకాక డ్యామేజ్ కంట్రోల్ చేసుకుంటున్నారు' అని హరీశ్‌రావు విమర్శించారు.

# ఐదు ఎకరాల్లోపు రైతులకు రైతు భరోసా పూర్తి

రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. శుక్రవారం నాలుగో విడతలో 4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు లబ్ది పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హావిÖని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# పదేళ్లలో అప్పులు.. రూ.8,21,651 కోట్లు




ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు , కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డిప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు.బీఆరఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆరఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆరఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ విÖడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆరఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు అనేక విషయాలపై అబద్ధాలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలి. బీఆరఎస్ నేతలు చెప్పే అవాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకూడదు. సోషల్ విÖడియా వ్యవస్థల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అబద్ధాల పునాదులపై పదేళ్లపాటు పరిపాలన చేశారు. బీఆరఎస్ నేతలు కావాలనే ప్రభుత్వంపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాం. 2014 నుంచి 2023 వరకు అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా? వివిధ మార్గాల ద్వారా విÖరు చేసిన అప్పు రూ.8.21లక్షల కోట్లు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు?అప్పుల అంశంపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని తగ్గాం. మేం వచ్చాక రూ.2.08లక్షల కోట్లు చెల్లించాం. 10 శాతం వడ్డీకి కూడా మీరు అప్పులు తెచ్చారు. కట్టాల్సిన వడ్డీని రూ.34 వేల కోట్ల నుంచి రూ.11వేల కోట్లకు తగ్గించాం. బీఆరఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. సింగరేణిపై ప్రతిరోజూ అబద్ధాలు చెబుతున్నారు' అని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
శనివారం 4 జూలై 2026
quicktodaynews.com




# ఘట్కేసర్ వద్ద రైలు కిందపడి దంపతుల ఆత్మహత్య

### వరంగల్ జిల్లా పాపయ్యపేట దంపతులుగా గుర్తింపు

హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):
మేడ్చల్ జిల్లాలోని ఘట్కేసర్ సవిÖపంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. గురువారం రాత్రి ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మృతులు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన రవికుమార్, శిరీషగా గుర్తించారు. ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సవిÖ-పంలోని ఘట్కేసర్` బీబీనగర్ రైల్వే మార్గంలో రైలు కిందపడి దంపతులు మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే జీఆర్‌పీ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరి మృతికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. దంపతుల మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. రవికుమార్, శిరీష మృతితో పాపయ్యపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# స్వాధీనం చేసుకున్న విమానం వేలం

### దేశంలో తొలిసారిగా ఈడీ సంచలన నిర్ణయం

హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):
దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ`వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800 విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800 విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎలఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ`వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. అయితే.. ఈడీ స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# నెలరోజుల పసికందు కిడ్నాప్ ఛేదన

### 72 గంటల్లోనే కిడ్నాపర్ల అరెస్ట్.. పాప సేఫ్

### వివరాలు వెల్లడించిన సీపీ రమేశ్ రెడ్డి

హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):
నెలరోజుల పసికందు కిడ్నాప్ కేసును సైబరాబాద్ చందానగర్ పోలీసులు 72గంటల్లో ఛేదించారు. ఈ సందర్భంగా శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి రమేష్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 30వ తేదీ అర్ధరాత్రి అనంతరం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో లింగంపల్లి రైల్వే స్టేషన్ సవిÖపంలో నిద్రిస్తున్న మహిళ వద్ద నుంచి నెల రోజుల వయస్సు గల ఆడశిశువును కిడ్నాప్ చేసిన ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి..ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా తప్పిపోయిన, కిడ్నాప్‌కు గురైన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించే క్రమంలో ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని కేవలం 72 గంటల్లోనే కేసును ఛేదించి పాపను సురక్షితంగా రక్షించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సాధిక మక్సూద్ అనే మహిళకు సంతానం లేకపోవడంతో పాపను అక్రమంగా తెప్పించుకునేందుకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 'ఆమె బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తున్న నిమ్మి జహాన్, రహనుమా అలీల సహాయం కోరింది. లింగంపల్లి రైల్వే స్టేషన్ సవిÖపంలో రోడ్డుపై నిద్రిస్తున్న కర్ణాటక కు చెందిన కుటుంబం వద్ద నుంచి పసికందును ఎత్తుకెళ్లి ఆటోలో ఎత్తుకెళ్లారు. ఈ శిశువును తీసుకురావడానికి కిడ్నాపర్లకు సాధిక మక్సూద్ రూ.1.50 లక్షలు చెల్లించినట్లు విచారణలో తేలింది. అనంతరం పాపతో కలిసి కోల్‌కతాకు వెళ్లేందుకు రైల్వే టికెట్లు కూడా బుక్ చేసుకున్నప్పటికీ, వేగంగా స్పందించి వారిని అదుపులోకి తీసుకుని పాపను రక్షించాం' అని తెలిపారు.

# ఉస్మానియా వైద్యుల అరుదైన చికిత్స

### అవయవ మార్పిడిలో రికార్డు సృష్టి

### వైద్యులను సన్మానించిన మంత్రి దామోదర

హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):
నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘనతను ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి సొంతం చేసుకుంది. అవయవదానం అనేది మహాదానం, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.' అని అన్నారు. ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 36 గంటల పాటు ఎంతో క్లిష్టంగా సాగిన ఈ శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల ప్రతిభను, వారి అంకితభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం అనేది మహాదానమని, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం గట్టి సంకల్పంతో పనిచేస్తోందని మంత్రి దామోదర స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వైద్య రంగ బలోపేతానికి పెద్దపీట వేస్తూ గత రెండున్నరేళ్ల కాలంలోనే 15 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. అంతేకాకుండా, తాజాగా మరో 6,238 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను నిరంతరం విస్తరిస్తున్నామని, ఉస్మానియా వైద్యుల ఘనతతో తెలంగాణ వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

# ఏలూరులో కదం తొక్కిన రైతాంగం

### రైతు సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా రైతుల భారీ ర్యాలీ.

### .రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాల విధానాలే కారణం..

### అమెరికాతో వాణిజ్య ఒప్పందం మన వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం..

### రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త రైతు ఉద్యమం..

### హలో రైతన్న` ఛలో ఏలూరు బహిరంగ సభలో అఖిలభారత్ కిసాన్ సభ (ఏఐకేఎస్ ) జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్





ఏలూరు, జూలై3(క్విక్ టుడే న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు సందర్భంగా నిర్వహించిన హలో రైతన్న `ఛలో ఏలూరు కార్యక్రమంలో భాగంగా రైతుల మహా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర నలు మÖలలు నుండి వచ్చిన అన్నదాతలు పెట్టారు. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకుండా రైతు ఆత్మహత్యలకు కారణం అవుతుందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభలు ఏలూరు నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు సందర్భంగా నిర్వహించిన హలో రైతన్న `ఛలో ఏలూరు కార్యక్రమంలో భాగంగా రైతుల మహా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర నలు మÖలలు నుండి వచ్చిన అన్నదాతలు కదం తొక్కారు.కళాకారుల డప్పు దరువులతో, నృత్యాలతో ఉత్సాహపూరితమైన వాతావరణంలో నెలకొంది. ఏలూరు నగరంలో నలుమలల అరుణ పతాకాల అలంకరణలు రైతన్నల అడుగులతో హోరెత్తింది. చిరుజల్లుల మధ్య అన్నదాతలు కిసాన్ సభ జెండాలతో ఏలూరు నగరంలో భారీ కవాతు నిర్వహించారు. ముందుగా జూట్ మిల్ సెంటర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి భారీ రైతాంగ ప్రదర్శన రైతన్నల నినాదాలతో ప్రారంభమైంది. ఫైర్ స్టేషన్ వÖదుగా జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వద్ద ఉన్న ఇండోర్ స్టేడియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఇండోర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య అధ్యక్షత వహించారు. బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజూ కృష్ణన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ లూటీకి పాల్పడుతున్నారని అయన తీవ్రంగా విమర్శించారు. అమెరికాలో ఒక్కొక్క రైతుకు సంవత్సరానికి 32 లక్షల రూపాయల రాయితీలుస్తుంటే భారత దేశంలో మాత్రం రైతులు చేసే వ్యవసాయాన్ని దండగ మారిన పనిగా మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశానికి అన్నం పెడుతున్న రైతన్నల ఆత్మహత్యలు ప్రతి ఏటా పెరుగుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 ఏళ్ల కాలంలో 10 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమిపై పనిచేస్తూ పంట పండిస్తున్న ఆంధ్రప్రదేశ్ లో 30 లక్షల మంది కౌలు రైతులకు ఎటువంటి రాయితీ అందడం లేదని ఇది ఎంతవరకు సమంజసమో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అమెరికా కార్పొరేట్ వ్యవసాయ అనుకూల విధానాలను ఈ దేశంలో అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం తహతహలాడుతుంటే ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి నోరెత్తకుండా భజనపరులుగా మారిపోయారని దుయ్యబట్టారు..చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా మోడీ చట్టాలకు వంత పాడుతుంటే జగన్మోహన్ రెడ్డి మౌనం వహిస్తున్నారని రెండు వేరు వేరు మాత్రం కాదని అన్నారు. కరోనా లాక్ డౌన్ తర్వాత ప్రజలపై భారాలు కార్పొరేట్లకు సేవలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం మునిగి తేలుతుందని పేర్కొన్నారు. రైతుకు రాయితీ ఇవ్వడానికి సిద్ధం లేని ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు భూములను ఇస్తూ వేలకోట్ల రూపాయలను మాఫీ చేస్తూ ప్రజల సంపదలను దోచిపెడుతుందని ధ్వజమెత్తారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష,,ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య,కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి జిల్లాల్లో సాగునీరుతో పాటు రైతుల రక్తం కూడా ఆత్మహత్యల రూపంలో సెలయేరుల పారుతుందని చెప్పారు. గోదావరి జిల్లాలోని ఇలాంటి పరిస్థితుంటే కరువు జిల్లాలు వెనుకబడిన జిల్లాల్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఉదహరించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం కి 4,000 కోట్ల రూపాయల కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తయిపోతుందని ఏలూరు,, ఎన్టీఆర్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని అయినా సరే పాలకులు నిధులు కేటాయించకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. ఉచిత పంటల బీమా లేక రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేవంటూనే గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు 80 వేల కోట్ల రూపాయలతో ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.రాష్ట్రంలో కొద్దిపాటి బడ్జెట్తో ప్రాజెక్టులు పూర్తయ్యే అవకాశం ఉన్న ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న చిన్నకారు, మధ్యతరగతి రైతులు సేద్యం చేస్తుంటే ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కౌలు రైతులకు అన్యాయం చేసిందని తాము వస్తే కౌలు రైతులను ఆదుకుంటామని కూటమి ప్రభుత్వం రెండేళ్లు గడుస్తున్న ఎటువంటి చర్యలు చేపట్లేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడంతో పంట నష్ట పరిహారాలు,రుణాలు అందకపోవడంతో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వాపోయారు.రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఎరువులు ధరలు మాత్రం దారుణంగా పెంచుతున్నారని, రైతులను దిక్కుతోచని స్థితికి నెట్టవేయబడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే కేజీ బేసిన్లో ఉన్న చమురు నిక్షేపాలు ఆయిల్ నిక్షేపాలు ప్రజలకు వాటా అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# ఉగ్రవాదాన్ని ఎగదోయడం మానుకోండి

### అప్పటి వరకు సింధు జలాల నిలిపివేత

### పాక్ ప్రేలాపనలపై భారత్ మండిపాటు



న్యూఢిల్లీ, జూలై3:
సింధు జలాల్లో తమ వాటా తీసుకొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఉగ్రవాదం విషయంలో తమ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని తేల్చి చెప్పింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం చట్టబద్ధమైన నిబంధనలు కట్టుబడి ఉంటుందని తెలిపింది. దానిని ఏకపక్షంగా నిలిపివేయడం గానీ.. సవరించడం గానీ సాధ్యం కాదని పాక్‌కు చురకలు అంటించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని పాక్ విడనాడాలని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ సూచించారు. సింధు జలాల నియంత్రణకు భారత్ యత్నిస్తోందని.. పాక్‌లోకి చుక్క నీరు కూడా ప్రవహించకుండా పొరుగు దేశ ప్రధాని అడ్డుకుంటున్నారని ఇటీవల పాక్ మంత్రి ముసాదిక్ ఆరోపించారు. తమ నీటి హక్కులకు ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మరో మంత్రి అట్టావుల్లా తరార్ మాట్లాడుతూ.. నీటి అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమని పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందం చట్టబద్ధంగా అమల్లోనే ఉందని, దాన్నెవరూ రద్దు చేయలేరంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. ఈ క్రమంలోనే విదేశాంగ శాఖ దీటుగా స్పందించింది. అఫ్గానిస్థాన్ పై పాకిస్థాన్ సైనిక దాడులను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. అఫ్గాన్ సార్వభౌమత్వానికి భారత్ మద్దతు కొనసాగిస్తుందని రణధీర్ జయస్వాల్ పునరుద్ఘాటించారు. మానవతా సాయం, అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఆ దేశంతో సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఇటీవల వెనెజువెలాలో అనుమానాస్పద స్థితిలో భారత నావికుడు రాకేశ్ చౌహాన్ మృతిచెందిన ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. మృతదేహంలో అవయవాలు మాయం కావడం గురించి అక్కడి అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది.



# గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు

### వెలుగులోకి జైష్`ఎ`మహ్మద్ కుట్ర .. మధ్యప్రదేశ్‌లో 8 మంది అరెస్ట్

గాంధీనగర్, జూలై3:
గుజరాత్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్ ఏర్పాటు కోసం ఉగ్రవాద సంస్థ జైష్`ఎ`మహ్మద్ చేసిన కుట్ర వెలుగులోకి వచ్చింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్.. గుజరాత్, మధ్యప్రదేశ్‌లో 8 మందిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ అధికారులు గురువారం గుజరాత్‌లోని బనస్కాంత, పటాన్, నవ్‌సారితో పాటు పొరుగు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని దేవాస్ ప్రాంతంలో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఈ 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అహ్మద్ గాజీవాలా, ఇబ్రహీం ఘూఘా, ముదస్సిర్ గాజీవాలా, జకారియా దురానీ, ముఫ్తీ ఫౌజాన్ దౌవా, మహ్మద్ అవిÖన్ పాలన్‌పురి, మహ్మద్ అబ్దుల్ సాఫ్దీ, బిలాల్ దురానీ ఘూఘాగా గుర్తించారు. వీరిలో ముగ్గురు సిద్ధ్‌పూర్, చిఖ్లీలోని మతపరమైన విద్యాసంస్థలతో సంబంధం ఉన్నట్లు తేలింది. నిందితులంతా జైష్`ఎ`మహ్మద్ సంస్థ తరఫున యాక్టివ్‌గా పనిచేస్తూ.. గుజరాత్ వ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి పని చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అంతేకాదు.. ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతుగా రిక్రూట్‌మెంట్లు చేపట్టడానికి ఎa`లాన్ చేసినట్లు తేల్చారు. అధికారులు అరెసి్టన వారిపై ఉగ్రవాద నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేశారు. వారినుంచి డిజిటల్ పరికరాలు, ఇతర ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద సంస్థతో దేశవ్యాప్త సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు.

### బీఆర్‌ఎస్ పాలనలోని

# అప్పులపై తప్పుడు ప్రచారం

### తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న రుణాలు రూ.4.17 లక్షల కోట్లే

### మంత్రి జూపల్లి కృష్ణారావుకు హరీష్ రావు లేఖ



హైదరాబాద్, జూలై3(క్విక్ టుడే న్యూస్):
బీఆరఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆరఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు... ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆరఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హావిÖతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆరఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు.